కథ

# గండర గండడు

"వెళ్ళిన పనేమైంది అడిగేడు మూర్తి

"..........................."

"ఎందుకలా దిగులుగా వున్నావ్?"

"ఏం చెప్పను మూర్తీ!" గొంతు బొంగురుపోయింది

"పని కాలేదా?"

"అయింది "

"మరి.........?"

"అదృష్టం లేదు."

"ఇంతమా......"

"వెళ్ళిన పని సవ్యంగా జరిగిందని సంతోషించాను. కానీ అదెంతోసేపు నిలువలేదు "

"చలపతీ! నువ్వు చాలా ఇదిగా మాట్లాడుతున్నావ్"

"ఎలా మాట్లాడుతున్నానూ?" పేలవంగానవ్వాడు నవ్వులో జీవం లేదు

"ముందు జరిగిందిచెప్పు. ఆతర్వాత చేయువలసింది ఆలోచిద్దాం "

చలపతి, మూర్తి మొహంలోకి చూసాడు, నవ్వుకున్నాడు తనలో మూర్తి సీరియస్‌గా చలపతికేసి చూస్తున్నాడు.

"స్టేషన్ దిగి నరాసరి అడ్రస్ ప్రకారం వెళ్ళాను. మెట్లమీద అడుగుపెట్టి ఆగిపోయాను నాకెందుకో సంశయం, తడబాటు గుండె వేగంగాకొట్టుకొంది. కొద్దిసేపు ఎటూ కదలలేకపోయాను, కర్చీఫ్‌తో మొఖం తుడుచుకొని ఒక నిశ్చయానికొచ్చి కాలింగ్ బెల్ నొక్కాను.

ఎవరో ఒక వ్యక్తి తలుపు తెరచి—

"ఎవరుమీరు?" అడిగేడు.

నేను చెప్పాను

అతను — "రండి...రండి" అంటూ ఆ ప్యాయంగా లోపలికి తీసికెళ్ళాడు.

కూర్చీలో కూర్చున్నాను. టేబుల్ మీద సూట్‌కేస్ పెట్టాను అతను నవ్వుతూ నాకెదురుగా కుర్చీలో కూర్చున్నాడు.

నాకేంమాట్లాడాలో, ఎలా మొదలు పెట్టాలో తెలీక తికమకపడతున్నాను.

నందం రామారావు

ఇటువంటి విషయాల్లో నాకెటువంటి అనుభవం లేదు!

అతని పేరు సోమేశం అట!

అతనికి నలభై సంవత్సరాలుంటాయి చామనచాయగా, కండలు తిరిగిన శరీరంతో బలిష్టంగా వున్నాడు తలమీద వెంట్రుకలు అక్కడక్కడా రాలిపోయాయి ముఖం వెడల్పుగా వుంది, కళ్ళల్లోను. పెదాల్లోనూ లోకాను భవం కనుపడుతోంది స్టేట్ ఎక్స్‌ప్రెస్ టిన్ను, లైటర్ చేతిలో వున్నాయి. ఒకసారిచూస్తే మరచిపోలేం సోమేశాన్ని !

"మీరుకూర్చోండి. ఇప్పుడేవస్తాను" అని లోపలికి వెళ్ళాడు. గదంతా అధునాతనంగా అమర్చబడివుంది, ఆరుఫేమ్ కుర్చీలు వాకెదురుగా గాడ్రేజ్ టేబుల్ ఒక పక్క ఐరన్‌బీరువా గోడలకు తగిలించిన అందమైన క్యాలండర్లు కిటికీలకు సిల్కుతెరలు.

నాకు పట్టబోతున్న అదృష్టానికి ఆనందంగా వుంది, అయినా, ఒకప్రక్క అనుమానంగానే వుంది! ఏం జరుగుతుందో? ఎలా వుంటుందో?

పది నిముషాల్లో సోమేశం మరో వ్యక్తిని వెంటబెట్టుకొచ్చాడు ఆవ్యక్తి ఫుల్‌సూట్‌లో వున్నాడు. ఎర్రగా అందంగా వున్నాడు. క్రెస్టిన్ బట్టల్లో హుందాగా వున్నాడు నోట్లో సిగరెట్టు ఎదుటవ్యక్తిని ఇట్టే ఆకర్షిస్తాడు.

నేను లేచినుంచుని— "నమస్కారం" అన్నాను.

"నమస్కారం, కూర్చోండి" అన్నాడు!

నేను కూర్చున్నాను.

"మా బిజినెస్‌లో వీరు పార్టనర్, పేరు సూర్యం" అన్నాడు సోమేశం.

[20-వ పుట చూడండి]

ప్రకటన

గిద్దలూరు డిస్ట్రిక్టుమున్సఫ్ కోర్టులో

Sc 104/69

వాడకట్టు పరదేశి వాది

VS

సుగాలి అల్లూనయ్య

సుగాలి తులసమ్మ

సుగాలి అల్లూరమ్మ

ప్రతి వాదులు

యీ నెంబరులో రు. 428-76 లను రాబట్టుకొనుటకు వాది ప్రతి వాదుల పైన దావాను దాఖలుచేసియున్నాడు. ప్రతివాదుల కేమైన ఆక్షేపణ లుండిన 18-1-70 వ తేదీన పగలు 10 గంటలకు పై కోర్టు వారి యెదుట హాజరయ్యి తెల్పుకొనవలెను? లేనియెడల ప్రతి వాదుల పరోక్షమందు దావాను విమర్శించి తీర్మానించబడును.

S. సుబ్రహ్మణ్యం

వాది అడ్వొకేటు

(5 పేజీ తరువాయి)

నేను నా పేరు పూర్తిగా చెప్పాను ఆ తర్వాత మాటలు ఎలా మొదలు పెట్టాలో తెలీక సూట్ కేస్ మీద చేతులు ఆన్చి ఆలోచిస్తున్నట్టు నటించసాగాను నా అవస్థను సూర్యం గ్రహించాడను కుంటాను.

సిగరెట్టు పొగవదులుతూ—

"మీరు ఎంత తీసుకు వచ్చారు? అన్నాడు.

"పది వేలు." అన్నాను సూట్ కేస్ తెరస్తూ,

"ఈ విషయం ఎవరికీ తెలియనియ్యకండి. మీకూ మాకూ ప్రమాదం."

అన్నాడు సూర్యం నవ్వుతూ.

సూర్యం ఏగో పేపరుమీద రాసుకుని—

"మీకు ఇప్పుడే కావాలా?" అన్నాడు.

"అవునండి. ఈ రాత్రి ఒంటిగంట బండికెళ్ళాలి. అర్జెంటు పనులున్నాయి" సూర్యం సోమేశానికి ఏదో చెప్పాడు.

ఐదునిముషాల్లో వస్తాను అంటూ వెళ్ళిపోయాడు సోమేశం.

వాళ్లిద్దర్నీ ఆ సమయంలో చూస్తుంటేనాకు చాలా భయం వేసింది. వాళ్ళిద్దరు 'విలన్స్' లానాక్కన బడ్డారు. వెనకాముందు ఆలోచించకుండా వొచ్చినందుకు నన్ను నేనుతిట్టుకున్నాను ఇప్పుడు వాళ్ళు నన్ను ఏం చేయాలనుకున్నా చేయగలరు! నాలో కలుగుతున్న తొట్రుపాటును వాళ్ళు గ్రహించకుండా ఫ్రీగా వున్నట్టు ప్రయత్నించసాగాను.

మీలాటి వారి సహాయం మాకు చాలా అవసరం. ఒక్క సంవత్సరంలో మీరు లక్షాధికారులవుతారు. ఇదంతా మీ మనసులో వుంచుకోండి.

నేను సూర్యాన్ని చూస్తూ వుండి పోయాను.

ఈ లోకంలో డబ్బు చేయలేని పని లేదు అంతా డబ్బుతోపని. అది లేని నాడు ఏపనీ జరగదు. డబ్బులేనివాడు సమాజంలో లేనట్టే వెళ్ళు డబ్బుతో పరపతి పెరుగుతుంది. అవునంటారా? అడిగేడు.

సూర్యం మాటలు వింటే నాకు నవ్వొచ్చింది. నవ్వేశాను

నవ్వుతున్నారు అన్నాడు.

అవును! మీరు చెప్పినవన్ని నిజాలే గనుక.

మీలాటి నమ్మకమైన వారుండే చాలు మాకు అన్నాడు.

సోమేశం లోపలకొచ్చాడు. అతని చేతిలో సూట్ కేస్ వుంది. దాన్ని టేబుల్ మీద పెట్టి కూర్చున్నాడు

మీరు తీసుకువొచ్చిందిపదివేలుకదూ! అన్నాడు సోమేశం.

అవును

సూర్యం సూట్ కేస్ తెరచాడు.

నాకళ్ళు చెదరిపోయాయి అన్ని పదిరూపాయల దొంతర్లు.

ఇదిగో మీ స్థానన్న డబ్బు లెక్క పెట్టుకోండి. వాటిని పైకి తీశాడు సూర్యం.

నేను నా సూట్ కేస్ తెరచి పది వేల రూపాయలు వారికిచ్చాను, వారిచ్చిన డబ్బు లెక్క పెట్టుకున్నాను

జయించాను. నేనో లక్షాధికారిని కాబోతున్నాను;—

ఈ డబ్బును మార్చడంలో మీరేమీ శ్రమపడవలసిన అవసరం వుండదు. ఈ నోట్లని ఎవరూ అనుమానించరు, నిర్భయంగా మీ యిష్టమొచ్చినట్టు ఖర్చుపెట్టవొచ్చును

థాంక్స్! వీటిని మార్చగానే మళ్ళీ కలుస్తాను అన్నాను.

సూర్యం కుర్చిలోంచి లేచి—

డబ్బంతా సూట్ కేస్‌లో పెట్టుకోండి అన్నాడు


## మంచి వార్త

హోమియోపతి, ప్రకృతివైద్యముల వల్ల సాధ్యముకాక వదలివేయబడిన అన్ని వ్యాధులకు కాయకల్పచికిత్స చేయబడును. ఈచికిత్సవల్ల దేహములోని వ్యాధులు తొలిగిపోవుటయే గాక నూతనయవ్వనము కలుగును లావుపాటివారు సన్నగను, బలహీనులు బలవంతులుగాను చేయబడుదురు వివరములు కోరువారు పోస్టు ఖర్చులకు ఒకరూపాయిపంపవలెను.

శ్రీ యోగాశ్రమము
పెదవాల్తేరు పోష్టు;
విశాఖపట్నం-3

## RATNAMS' N-OIL

(పైపూతకుకు మాత్రమే)

అంగనరముల బలహీనతచెంది చిన్నదైనచో తిరిగి యథాప్రకారము అయి పూర్తిసౌఖ్యమనుభవించుటకు 50సం॥ ప్రఖ్యాతిగల స్పెషలు రకము. అర్జంటు గుణమునకు రూ 25—00 లు, చిన్నసీసా రూ 10/—లు టపాఖర్చులు రూ 2/— లు పైకం పంపాలి.

డా॥ రత్నం సన్స్ (Estd 1904)
మలకపేట బిల్డింగ్సు, ఆజంపూరా మార్కెట్ వద్ద, హైదరాబాద్—3
(ఆంధ్రప్రదేశ్)

నా సూట్ కేస్ లో డబ్బంతా సర్దాను.

టైమ్ చూసుకున్నాను. పన్నెండు గంటలు కావస్తోంది.

ఆదుర్దాగా లేచి—

"ఇక నాకు సెలవు ఇప్పించండి. ట్రైన్ టైమయింది. త్వరలో మిమ్మల్ని కలుస్తాను." అని వాళ్ళకి నమస్కరించాను.

"మీతో స్టేషన్‌కు మా మనిషిని పంపిస్తాను. మీరు ఇక్కడకు రావడం కొత్త. ఏ క్షణంలో ఏం జరుగుతుందో చెప్పలేం." అని సోమేశం కేసి తిరిగి—

"సోమేశం! వారిని ట్రైన్ ఎక్కించిరా జాగ్రత్త!" అన్నాడు సూర్యం అన్నట్టు ఒక మనిషి నా వెంట రావడం మంచిదే అనుకున్నాను. సోమేశం, నేనూ చిన్న కారు ఎక్కి స్టేషన్‌కు వెళ్ళాం. దారిలో— వాటిని నేను ఎలా మార్చవలసిందీ, ఒక్క సంవత్సరంలో ఎన్ని లక్షలు సంపాదించగలనో అంచనాలు వేసుకున్నాను.

టిక్కెట్లు తీసుకుని ప్లాట్‌ఫారం మీద కెళ్ళాం. సోడాలూ, బిస్కెట్లూ, పళ్ళూ, మనుషుల మాటలూ, పిల్లల కేరింతలూ— సంబరంలా వుంది, స్టేషన్ రాత్రి కావడంవల్ల లైట్లు— వెన్నెలంతా ఒకేచోట కురుస్తున్నట్టుగా వుంది?

నేను, అతనితో మాట్లాడుతున్నా నాకెందుకో భయంగావుంది. ఇంటికి సురక్షితంగా చేరుకుంటానా లేనో? సరిగా మాట్లాడలేకపోతున్నాను ఇది బహుశా నా బలహీనత కావొచ్చు? సోమేశం ధైర్యంగా, నిబ్బరంగా, ఏమీ జరగనట్టుగా మాట్లాడుతున్నాడు, ఈ పద్ధతి అతనికి అలవాటు వల్ల కావొచ్చు!

ఇంతలో—

సామాన్య బట్టలతో వున్న ఇద్దరు వ్యక్తులు మా కేసి రావడం కనుపించింది.

అందులో ఒకతను—

"అడుగో వాడే! పట్టుకోండి పారిపోకుండా" అంటూ పరుగెత్తుకు రావడం కనిపించింది.

ఆ కంగారులో సూట్ కేస్ అక్కడే వొదిలిపెట్టి తప్పించుకు వొచ్చేశాను.

"ఆతర్వాత" అన్నాడు మూర్తి

"సోమేశాన్ని ఆ సి.ఐ.డీలు పట్టుకుని జైల్లో పెట్టివుంటారు. ఒకవిధంగా నేను అదృష్టవంతుడిని. వాళ్ళచేతుల్లో పట్టుబడలేదు." అన్నాడు చలపతి

మూర్తి, చలపతి మొహంలోకి చూసి సీరియస్‌గా ఆలోచించసాగాడు.

X X X

ఎవరో నూతన వ్యక్తి మెట్లెక్కి కాలింగ్ బెల్ నొక్కాడు చేతిలో వున్న సూట్ కేస్ రెండో చేతిలోకి మార్చుకున్నాడు రోడ్డు మీదున్న జనాన్ని చూస్తూనుంచున్నాడు.

తలుపులు తెరచుకున్నాయి. అవతల మనిషి గుమ్మంలోవుండి—

"ఎవరు మీరు? ఏం కావాలి?" అన్నాడు. వొచ్చినవ్యక్తి సూట్ కేస్ చూపించి—

"డబ్బుకోసం వొచ్చాను" అన్నాడు.

"ఏవూరు?"

చెప్పాడు.

"పేరు"

"చంద్రం"

సోమేశం, చంద్రాన్ని లోపలకు తీసుకెళ్ళి కూర్చోబెట్టాడు.

"మీ విషయం తెలిసి వొచ్చాను. మీద్వారా కొంత సంపాదించాలనే ఆశతో వొచ్చాను"

"తప్పకుండా మీ సహాయం కూడా మాకు అవసరం"

చంద్రం నవ్వాడు!

"ఇప్పుడే వస్తాను" సోమేశం లోపలికి వెళ్ళాడు.

సోమేశంతో మరోవ్యక్తి వొచ్చాడు. పరిచయాలు అయ్యాయి.

"మీరు మాతో ఎంత బిజినెస్ చేస్తే అంత సుఖపడతారు, మీబతుకు హాయిగా గడచిపోతుంది!

"మీఅభిమానం" అన్నాడు చంద్రం.

'మీకెంత కావాలో చెబితే తెప్పిస్తాను'

"ప్రస్తుతానికి పాతిక వేలు తీసుకొచ్చాను!

"గుడ్! వ్యాపారమంటే అలా వుండాలి"

"చంద్రంగారూ! మీ కేనోట్లు కావాలంటే......"

"అన్నీ వందనోట్లు ఇవ్వండి"

సోమేశం లోపలికి వెళ్ళాడు

"మావద్గర డబ్బు తీసుకెళ్ళినవారు ఇంతవరకు ఎవరూ పట్టుబడలేదు"

చంద్రంనవ్వి— "ఆసంగతి తెలిసే వొచ్చాను" అన్నాడు

కాసేపట్లో సోమేశం సూట్ కేస్‌తో వొచ్చి దాన్ని టేబుల్ మీద పెట్టాడు

తీసుకువొచ్చిన పాతిక వేలూ వాళ్ళకి యిచ్చాడు, వాళ్ళిచ్చిన రెట్టింపునోట్లు లెక్క పెట్టుకున్నాడు సూట్ కేస్‌లో పెట్టుకున్నాడు.

"మీకు ఈవేళ వుంటూగా?"

"లేదండి"

"బస్సులోనా? ట్రైన్ కా వెళ్ళేది?"

"రెండు గంటల ట్రైన్‌కి వెళతానండి"

"ఇంకా చాలా టైముందికదూ!"

"ఫ్రెండున్నాడు అతన్ని కలుసుకుని వెళతాను" అలాగే... మీతో మా మనిషిని పంపుతాను మీరు ఎవరిని

అలుసుకోవాలో చెబితే మా కారులో అక్కడకు తీసుకెడతాడు

మీకు శ్రమ ఇచ్చినవాడి నవుతాను

ఇది మా డ్యూటీ

బిజినెస్ వరకే డ్యూటీ. మీకు ఈ రాత్రి శ్రమ ఇవ్వడం నాకిష్టంలేదు.

మీ ఫ్రెండ్ ను కలుసుకున్న తర్వాతనే ఇక్కడకురండి. మిమ్మల్ని స్టేషన్లో దించుతాం.

అలాగే ఒకవేళ బండికి టైమైఅయ్యి నేను అక్కడకు రాలేకపోయినా నేను రెండు గంటల ట్రైన్ కే వెళతాను

మీ యిష్టం.

చంద్రం బయటకు వొచ్చాడు.

హాయిగా గాలి పీల్చుకున్నాడు.

అతను ఎవరిని కలుసుకోవలసిన అవుసరం లేదు! వాళ్ళ దగ్గర అబద్ధమాడాడు!!

టాక్సీ చేసుకుని సరాసరి ఇంటికి వెళ్ళిపోయాడు.

X X X

తెచ్చిన డబ్బులో ఐదు వేలు ఖర్చు చేశాడు చంద్రం అతడినిగానీ, నోట్లనుగానీ అనుమానించిన వారు ఎవరూ లేరు! అది బ్యాంకులోకూడా అభ్యంతరం లేకుండా చెల్లిపోయాయి అవును! అతనూహించింది నిజమే!

అవి నిజమైన నోట్లు!!

వాళ్ళకు తనిచ్చినవి దొంగనోట్లు చెల్లనవి!? అదికూడా అభ్యంతరం లేకుండా చెల్లిపోయాయా?

ఇది అతనికి దొరకని సమాధానం.

X X X

ఓరోజు ప్రొద్దునే చంద్రం పేపరు చదువుతున్నాడు. అతనిదృష్టి ఒకవార్త ఆకర్షించింది. ఆసక్తిగా చదివాడు

"దొంగనోట్లు అచ్చు వేయించి మార్కెట్లో చెలామణి చేయిస్తున్న ఘరానావ్యక్తులు అరెస్టు? చకచకా పేటగంతా చదివాడు నోట్ల తాలూకు నెంబర్లు కూడా ఇచ్చారు అవన్నీ అతనిచ్చినవే!

మోసానికి మోసం!

అతని ఊహా, అంచనాలు నిజమయ్యాయి అందులో వున్న మిస్టరీ విడిపోయింది —

వాళ్ళ దగ్గరనుంచి డబ్బు తీసుకున్న వ్యక్తితో వాళ్ళమనిషిని వెంట పంపేవారు సి ఐ డి రూపంలో వాళ్ళ మనుషులే పెంటగిరి కొట్టుకునేవారు. పట్టుబడిన వ్యక్తి తనదగ్గరున్నవి దొంగనోట్లని బెదిరిపోయేవాడు కేసులేకుండా వుండడానికిగాను లంచంఇచ్చి తప్పించుకునేవాడు. ఇదంతా వాళ్ళ మనుషుల్లోనే జరగడంవల్ల డబ్బు వాళ్ళతోనే వుండిపోయేది. అందుకే వాళ్లు మంచి నోట్లు ఇచ్చేవారు.

ఇది చంద్రం ఉరఫ్ చంద్రమూర్తి ఊహించిన నిజం. గండరగండడిలా ఈ నిజం వెనుక ఇంతమోసం వుందని గ్రహించాడు......

అప్పుడే తమ పేపరు టేబుల్ మీద పెట్టి చలపతికోసం బయులుదేరాడు.

—సమాప్తం.

# ప్రకటన

ఆళ్ళగడ్డ మున్సబు మేజస్ట్రేటు కోర్టులో

N. D. M. C.

O. S. 245/68 E. P. 59/69

మారం సుబ్బరాయుడు,
నాకిన్ నంద్యాల
వాదీ.

యెదిరి

1. నేతి పాపయ్య
2. నేతి సీతయ్య. నాకిన్
నూనెపల్లె.
ప్రతివాదులు.

ప్రతివాదుల తాలూకు కోట కొండ గ్రామంలోని సర్వే 144 పైకి య 1-30 ఎకర్సు. 2సర్వే 510 పైకి య 2-00 ఎకర్సు. యీ ఆస్తులు పై కోర్టు వారివల్ల కోర్టు ఎదుట 16-2-70 తేదీన వుదయం 11 గంటలనుంచి యాలం వేయుదురు. సవాలుదార్లు హాజరయి సవాలుచేయవచ్చును. వివరములు ముందుగా వాది అడ్వకేటు గారివద్ద తెలుసుకోవచ్చును.

ఇసకపల్లె గురుమూర్తయ్య,
వాది అడ్వకేటు,
నంద్యాల.


శుభవార్త



శరీరములో ఏభాగంలో నైనా వేరేదైనా ఎన్నాళ్ళనుండి బాధపడుతున్నా, అన్ని మొండివ్యాధులకు నాడీ పరీక్షలు డాక్టర్ ఎస్. ఎస్. రావుకు తెలుపండి. మీ సమీపపట్టణపు క్యాంపు తేదీకొరకు వ్రాయండి.

రావూస్ ప్రొడక్ట్స్

హైదరాబాదు-4 ఫోన్ ; 38493